# మూగ జీవాలు

[మెల్లి మెల్లిగా చీకటి పడుతున్నది. చల్లగా యానాది ముసలాయి ఆ వీధిలో ఆ యింటి గడపా యీ యింటి గడపా, నిక్కి నిక్కి చూసుకుంటూ వొచ్చి రామయ్య గారియింటి ముందర నిలబడతాడు. రామయ్య గారి సందడి ఎక్కడా వినిపించక పొయ్యేసరికి విచారిద్దామని చల్లగా వీధి తలుపు తెరుచుకుని, మెల్లిగా యింటి వసారా ముందుకు వెళ్లి వసారాలో కూడ రామయ్య గారితాలూకు ఒక్క జీవం లేక ఒక్క జీవి కనుపించకపోగా చీకటిని చీల్చుకుంటూ వెతుకుతున్న ముసలాయి కళ్లకు తక్షణమే అక్కడ స్తంభంపక్కన నున్నగా మెరుస్తూ వున్న ఒక యిత్తడి బిందె, బిందెమీద గుండ్రటి యిత్తడి చెంబు కనిపిస్తాయి. ఇంక ముసలాయి కళ్ళు ఆ బిందె, చెంబును, గాలం పట్టుకున్నట్టు పట్టుకున్నయి. ఆబిందె, చెంబు, తప్పించి మిగతా ప్రపంచం ముసలాయి మనసులోంచి ఒక్కసారిగా మాయమయ్యింది. వీరంగంలో శివం పెరిగినవాడికి మల్లే ముసలాయి ఒళ్లు మెరుస్తున్న ఆబిందె, చెంబు వేపుకు తూలుతున్నది - ఆ సమయంలో వసారా తలుపు తక్షణమే తెరుచుకుని లాంతరుతో వసారాలోకి విరుచుకుపడుతుంది రామయ్యగారి పెళ్లాం సీతమ్మ]

ముసలాయి: దొరసానమ్మగోరూ, (భయంతో మెల్లిగా అరుస్తాడు)

సీతమ్మ: ఆఁ - ఆఁ - ఎవరది - ఎవరా నుంచుంది?

ముస: ఏణ్ణాం దొరసానమ్మగోరూ - నే ముసలాయిని.

సీతమ్మ: ఓరి నీయిల్లు నేలగట్టా, ఎందుకురా అట్టా ఒణికిపోతున్నావూ? ఎంతసేపైందిరా నువ్వొచ్చి? ఇక్కడ ఏం చేస్తున్నావురా నువ్వూ? నామతి బండలుగానూ వీధివాకిలి వేసుకున్నా చావనేం: - పిల్లేరీ - యీ పిల్లపడు లేరే? అహోరాత్రులూ వీధుల్లో చస్తారేం, యింతంత లేరూ? తలుపు బార్లగానే తెరిచి వుందీ; వాళ్లకేం, కొంప గుండాన పడుతుంటే; యీయనేరీ? అవ్వ; అదేం కాలోగాని ఒక్క క్షణం యింట్లో నిలవముగదా; యీ జంఘాల శాస్త్రి ఉపన్యాసాలు ఎవరికి పడతయ్యో. ఊహు వీధులన్నీ వెనవేసుకు తిరక్కపోతే; తాత; ఏఁవిటిరా ముసలాయి చీకట్లో వచ్చావేం? ఎందుకొచ్చావ్?

ముస: రామయ్యగోరు లేరటండీ, దొరసానమ్మగోరూ?

సీత: లేరే; ఏమో ఎక్కడ మండబెడుతున్నారో, పొద్దాకులూ పొద్దుంకాయ వెంట వుంటే సరి, పెళ్లాం పెట్టడిమ్మలూ వూడ్చిపెట్టుకుపోయినా సరే; బాగానే వుంది సంబడం! ఎందుకురా యిప్పుడొచ్చావ్ ముసలాయ్?

ముస: ఏం లేదండీ దొరసానమ్మగోరూ - మరేమో - నాకేమో —

సీత: నా బొంద నీ బొంద, నత్తి నచ్చినవాడా; తెమిల్చి చావ్వేరా తొందరగానూ? ఆ ఎసరు నుండి వచ్చిందో లేదో; నా పిండాకూడు మీదికి యీ పచ్చికట్టెలు మాడితగలారేం, ముసి బతుకూ; వెళ్ళవేంరా ఆయనింట్లో లేరూ; రేపురా, పో. పద వీధి తలుపేసి వెళ్తాను. - ఒరే, ఒక్క నిమిషం వుండరా ముసలాయ్. కొంచెం

రెండుకడవల నీళ్లు తోడిపెట్టిపో నాయనా, నీకు పుణ్యముంటుందీ. వుండు కడవ, బిందె తెచ్చిస్తాను... అయ్యో - అయ్యొ, నామతి మండ. యీ బిందె, చెంబు యిక్కడే మండబెట్టానే, యింకా నయం కరువు రోజులు; మంచి ఘడియే; ఆయనకేం కొంప గుండాన బడితే; అవ్వ, యింకా నయం; వుండరా ముసలాయ్. కడవ. భావి దగ్గరే వుందిగావాల్ను కాస్త ఆ రెండు రాతితొట్లూ, యీ బిందె నింపిపెడుదూ నీకు పుణ్యముంటుందీ;

ముస: ఒక్క పూపుమీన లాగెయనూ; నే నేసేత్తాలే దొరసానమ్మగోరూ;

సీత: ఇదుగో లాంతరు కావాలెగా, నువ్వు కానీలే కాస్సేపు యిక్కడే నుంచుంటా. నీ పెళ్ళాం కాపరాని కొచ్చిందట్రా ముసలాయ్?

ముస: ఆఁ, ఏందో లెండీ; (కడవ భావిలో వేసిన చప్పుడు.)

సీత: ఓరి నీ సిగ్గుముండా; కాపరానికి వొచ్చింది కావాల్ను; మంచిదేనట్రా నీ పెళ్ళాం?

ముస: గూడెంలో ఆళ్ళంతా అటనే అంటారండీ; (నీళ్లు తోడుతున్న చప్పుడు)

సీత: ఊఁహూఁ - పేరేవిట్రా?

ముస: ఆఁ - ఏందో లెండి దొరసానమ్మగోరూ —

సీత: మురిసి చస్తున్నావేంట్రా, మాలోనే లేవు అంత పటింపులూ!

ముస: దాని పేరు చెకిరేకంట లెండి;

సీత: చెప్పవేం అట్లా; భలేదాన్ని సంపాదించావన్నమాట; పేరు కొంచెం నాజూగ్గావుంది, బస్తీ పిల్లేమిట్రా?

ముస: ఆఁ, ఏడదండీ. ఆళ్ళ పెద్దమ్మ పేరు చెకిరేకంట లెండి.

సీత: కడవ అక్కడే పెట్టులే - కొంచెం ఆ పాకలో పిడకలున్నయ్యా, తట్ట అక్కడే వుందిగాని కొసిని తెచ్చి యీ వసారాలో పెట్టు నాయనా, మడి మండబెట్టుకున్నాను.

ముస: అదెంతపనిలే దొరసానమ్మగోరూ.

[కొంచెం విరామం]

సీత: చాల్లే నాయనా. ఇహ యీ పిల్లలు వొచ్చి నా ప్రాణాలు తోడతారు గావాల్ను నిద్ర నిద్రంటూ; కొంచెం వసారాలో ఆ నాలుగు మంచాలూ యిట్టా బయట పడవేసి పెట్టు ముసలాయ్ - పాపం సమయాని కొచ్చావు.

[కొంచెం నిశ్శబ్దం]

ముస: అయ్యగోరు సందేల అగుపియమన్నారండి దొరసానమ్మగోరూ.

సీత: ఏరి; ఎక్కడ వుట్టిగట్టుకుని వూరేగుతున్నారో;

ముస: పొద్దున్న అగుపిచ్చారండీ. ఓ పాలబ్బులు దియ సెయమంటేనూ —

సీత: ఇహ పనేముంది బజా లెగరేసుకుంటూ; అయ్యో నా మతిమండ, మరీ యిట్టా అయిపోతున్నానేం; పొయ్యిమీద ఎసరు పెట్టొచ్చి యిక్కడ కులుకుతూ కూచుంటే నా తాత ఎవరు వండివారుస్తారూ; వొచ్చారంటే సమర్థించేసరికి తాత ముత్తాతలు దిగిరావాలి; పదికే వస్తారో, పదకొండుకే వస్తారో - రేపు కనిపించరా ముసలాయ్.

ముస: కాత్తేవఁన్నా బియ్యగ్గింజవుంటే-

సీత: ఈ మడితో ఏమీ ముట్టుకుంటానికే వీలుకాదాయెను; రేపెప్పుడైనా కనిపించరా ముసలాయ్. నాయన్నాయన అదే పోతున్నావు కావఁల్ను. ఆ దర్భల వారింట్లో మా పిల్లలుంటారేమో కాస్త చెప్పిపో నాయనా, మీ యమ్మ పిలుస్తుంది రమ్మనమనీ...

[కొంచెం నిశ్శబ్దం]

ముస: చీతారావమ్మగోరి పిల్లలు యీడకు రాలేదంటండీ సుబ్బయ్యగోరూ? కాత్త కేకేసి ఎల్లమన్నారు లెండి.

సుబ్బయ్య: ఎవరదీ? నువ్వేటా ముసలాయ్? యిదిగో యిప్పుడంటే యిప్పుడే వెళ్ళారే, యింటికి. ఒరే ఒకసారి యిటొచ్చిపోరా ముసలాయ్ (నీరసంగా) ఆఁ - ఆఁ - కొంచెం యిటుగా కూర్చోరా నాయనా - అబ్బా; యీ కుడికాలు గిలకదగ్గిర బెణికిందిరా - అబ్బబ్బబ్బా - ఆయువు పట్టు లాగేస్తున్నదిరా తండ్రి; ఉస్ - శ్రీరామచంద్రమూర్తీ - నన్ను బతకనిచ్చేటట్లు లేదు రా ముసలాయ్;

ముస: మా నాపు వాసిందే దొరా; దెబ్బ ఏసతిన్నారండీ దొరా?

సుబ్బ: మెట్లదగ్గిర కాలు జారిందిరా నాయనా! ఏం పాపం బద్దలయ్యిందోరా రామయ్య తండ్రీ, కాస్త చెయి వేసి దూడూ ముసలీ అబ్బ - ఏమేవ్? యిదిగో నిన్నే పిల్చేదీ? కొంచెం ఆముదపు డబ్బా యిలు పట్టుకురా?

భార్య: బాగా నేవుంది ముచ్చట; పుటి నన్నాళ్ళకు పురుషుడు యజ్ఞం చేశాడట; ఆ రాగాలు తీయుట వేంటి, ఆ వ్రేకేక లేంటి ప్రక్కింటివారు వింటానికి; వంటింట్లో ప్రాపిరాడక చస్తుంటే అట్లా గొంతు చించుకుంటా రెందుకూ? వీ డెవడూ?

సుబ్బ: ఎవరో ఒకడులే - అయినా మరీ నీతో యాచురగా వుండేవిటి? ఓ చెంబ బాసతో చస్తాంటే ఆ ఎగురు డేవిటి? ఆ డబ్బా అక్కడ పెట్టిపో. మహా నువ్వే గాంగా అర్చి తీరుస్తున్నట్టు; బాగా నే వుంది

భార్య: అబ్బే, మాకేం తెలుస్తుంది, తెలవారితే స్తె రంగరించి పొయ్యబంతివ్వా.

సుబ్బ: ఇహ చాల్లే పద, పస్కురాలేను - ఆఁ అఁ, ఏవిటా అదిరిపాటు - ఆ డబ్బా కూడూ ముసలాయ్ వొలికిందా? ఎక్కడో దుర్గాంబ మాపాలిట బడిందేం? కొంచెం మెల్లిగా తోమరా నాయనా - ఉస్ - రామచంద్రప్రభూ!

ముస: జనం అల్లాడిపోతుంటే యాడ నూనినా, కట్టకాలమయిపోయిందిగొరా.

సుబ్బ: ఈరోజుల్లో బలం గల మనిషే ఏడిరా ముసలాయ్? అసలు యింటికో రోగి లేందే యీ డాక్టర్లు యింత పుణ్యపురుషులై కూడుంటార్రా? మా తాత తవ్వెడు బియ్యం, మూడు గిద్దెల పప్పు, సోలెడు నెయ్యి, బుట్టెడు గారెలు, తవ్వెడు పెరుగు తినేమనిషి; మనవూరి విష్ణురథాన్ని ఒంటిగూడుతో హుమ్మని పట్టుబడితే అది మోటారుబండిలాగ పరుగెత్తిందని యిప్పటికీ జనం అనుకుంటారు - అబ్బా - అబ్బా - కొంచెం నింపాదిగా తోమరా తండ్రీ, యింతకూ కలియుగం అంతాని కొచ్చింది; అంతకన్న మరి హీనం లేదు.



మతాబా వెలుగులు

ఫొటో: డి. రామలింగేశ్వరరావు, (మద్రాసు).

ముస: నాల్లు అయిపోయినాకనుంచి యీగాలిదాకా మళ్ళీ కూల్డబ్బులు కొనరాకపోతే ఏంబతికేట్టు దొరా.

సుబ్బ: ఎక్కడో ఆ మహానుభావుడు వీరవసంత దేవరాయలై జన్మించబోతున్నాడు; కృతయుగారంభం.

ముస: మా గూడెంలో ఎవురన్నా కూకొంటున్నట్లు యాపెన్నా సూపెచ్చిందిదొరా, యీ సెవి కోయించుకుంటానో లేదో!

సుబ్బ: భూకంపం; జననాశనం, రాక్షససంహారం; శంకరదర్శనం; ధర్మం నాలుగు పాదాలమీద నడిచి తీరాలి.

ముస: పొద్దుపోతున్నది దొరా. నిన్న పొద్దుటాలనుంచీ కూడు తినక అల్లాడిపోతుండాం.

సుబ్బ: అరెరె; పొద్దుపోయిన లేవుందే; యిహ చాలుగాని, కొంచెం ఆ చేత్తో నే అరిపాదాలు యిటే అనిపోరా తండ్రీ. యిదిగో. ఏవే? ఒరే కనకం? నీళ్ళు కాగినయ్యేమో మీ అమ్మను కనుక్కోరా.

ముస: రామయ్యగోరు ఓ పావల్డబ్బిలిత్తారన్నారు గానీ, ఆయన పొద్దుబోయిగాని రాడంటా, చీతమ్మగోరు చెప్పిందండీ. ఇద్దరం నిన్నటాలనుండి కూడు తిన్లేదండీ, కొత్తే ఏవన్నా దయసెయ్యండి దొరా.

సుబ్బ: అరెరె పాపం యింట్లో అస

## ★ మనాగతీవాలు ★

లేమీ వున్నట్టు లేదే? యిప్పు డేంజేసి చచ్చేట్టు? ఉదయం ఆ శేషయ్యగార్ని బతిమాలి ఓ రూపాయి తెస్తే, ఆ నెయ్యి పాపిష్టి ముండ కొస్తా దాని సొమ్మంతా ఎగేసినట్టు నానా మాటలని, అది కొస్తా తన్నుకుపోయింది. అబ్బా!

ముస: కూసిని బియ్యం వుంటే యిప్పియ్యండి దొర్రా.

సుబ్బ: చస్తున్నాంరా నాయనా, నేనేమో కుంటికోడినై కూర్చుంటెని; వీళ్లు పిల్లవాణ్ణి పంపితే వస్తారుట్రా, పాతర తీయించాలని వారంనుండి కొట్టుకుంటుంటే? ఏరీ? యింతవరకు అతీ గతీ లేదు. అన్నీ బదుళ్లే; ఎక్కడ చూసినా బదుళ్లే; నాశనం; అబ్బ - శ్రీరామచంద్రమూర్తి; రామయ్య యీపాటికి వచ్చివుంటాడేమో ఒక్క అడుగు వెళ్లి చూడరా ముసలాయ్. ఆఁ, ఎప్పుడైనా యిట్లాగే కనిపిస్తూవుండరా అబ్బా; రామయ్య తండ్రీ

[ఆ విధంగా సుబ్బయ్యగారింటోనుంచి బయటపడ్డ ముసలాయి, మనసు పీకుతుంటే, మళ్లీ రామయ్యగారింటి దగ్గరకొచ్చి, హడావుడిగా భావిదగ్గర నీళ్ళు పోసుకుంటున్న రామయ్యగార్ని చూసి, పోయిన ప్రాణం తిరిగి వొచ్చినట్టయి, వెళ్లి రామయ్యగారికి అంత దూరంలో నుంచుంటాడు.]

రామయ్య: ఏమేవ్? తువాలా ఏదీ? కట్టుకు నేందుకు ధోవతీ ఎక్కడపెట్టా? వొడ్డిం చేసేయ్ వొస్తున్నా. (నీటి ధ్వనులు)

ముస: సంజేల అగుపియ్యమంటిరే దొరా. యింతకు ముంగల ఓ పాలి వొచ్చిపొయ్యాను.

రామ: ఆఁ? ఎవరదీ? అబ్బబ్బబ్బబ్బా; రేపిస్తాలే పోరా, అబ్బబ్బబ్బబ్బా; సర్లే, రేపు రారా, అబ్బబ్బబ్బబ్బా;

[చీమలు జెర్రులు పాకినట్టు చీదరించుకుంటున్న రామయ్యగారి వాలకం చూసి యింక వేళ మిగిలిపోయిందనుకుంటూ, వీధి దాటి బజార్నపడి, షావుకారు చెంచయ్య దుకాణం దగ్గిరకొచ్చి, చెంచయ్యకు కనుపించేట్టు ఓ మూలగా నుంచున్నాడు ముసలాయి.]

చెంచయ్య: ఎవరా మనిషీ? ముసలాయేనా? సిసలైన పెద్దమనిషంటే యితుగోనండి చేదరమ్మగారూ, తెల్లవారంగానే కట్టెలు పగలేసి పెడ్తానన్నాడు - యిహ చెప్పండి; మళ్లీ పత్తాలేడు; అవున్రా ముసలాయ్?


చేదరమ్మ: ఈ ఏనాగాళ్లు పస్తున్నా పడుకుంటారు గాని నీకూ నాకు పలుకుతారంటయ్యా; వుత్తది;

[చుట్ట నోట్లోవున్నట్టు మాట్లాడతాడు]

ముస: రేపు పగలేసి పెట్టమంటే పగలెయనంటండి సామా? కొత్తె ఆరీరు పిలుత్తే నాలుగు గింజలు పుడ్తయ్యని బెమేగాని, లేకుంటే నాలుగు సేళ్లేసిపెడ్తే యీడేం బంగారం వొరుగుద్దండీ; రేపటనే పగలేసిత్తాలే సావీ;

చెంచ: మొత్తానికి మీర్రా మనగాళ్లూ; అహఁ, మనిషిని నమ్ముకుంటే బేగాలింతే గదాంటా! సరే చూస్తాగా; యిట్రా, కొంచెం యీ తౌడుబస్తాలు లోపలికి పట్టూ.

ముస: పడ్తాగానీ - కొత్తె నాకేవన్నా కొలిపియ్యండీ, నిన్నటాల్నుంచి కూడే



'ఆడు ఆడు!
నీ వాడితేనే
తీరు మన గోడు.'

చిత్రకారుడు: శీలం యతిరాజు (అబ్బినేనిగుంటపాలెం)

లేదూ. రేపు మాపిటాలకల్లా మీది మీకిచ్చేత్తాగా.

చేద: నికొల్సయిన మాటన్నావు,తరవాత ఎట్టున్నా;

చెంచ: మంచోడివి; కర్పూరం ఎలిగించి కొట్టు మూసేసుకు నేప్పుడా అప్పులూ, సొప్పులూ? యింకా నయం; అసలు యివాల్టివరకూ వున్న కౌతాలు చూస్తే, మేమేం వ్యాపారాలు చెయ్యాలో; ఎట్టా బతకాలో యీనాటిదాకా అంతుబట్టటంలా; ఏందీ వేరాలూ; ఎన్నాళ్ళేడిస్తేనంట? రా. రా. ముందు యీ బస్తాల్సంగతి కాస్త చూడు. రేపు రా, నువ్వూ నేనూ యీ వూళ్ళో వుండేవోళ్లమేగా;

ముస: కాత్తె ఎటనయినా సూడండి సెంచయ్యగోరూ, పానం పోతుండదీ.

చెంచ: ఇహ అదేవరసా యెట్టా, వేళాపాళా లేకుండా? యింతకూ బస్తాలు లోపలేస్తానంటావా లేదంటావా?

ముస: ఏడుపోతుండది సావీ, వోల్లు నీలు గారుకుంటూ; కాత్తేవన్నా పెట్టండీ.

చేద: ఇందరా పువాకూ, కొంచెం బెల్లం వుంటే పెట్టు చెంచయ్యా - పోరా. యాడన్నా తంటాలుపడు, పో...

[మొహం కనపడకుండా పైపంచ కప్పుకుని, అనుమానంగా ఖాళీ చేతుల్తో వొస్తున్న ముసలాయిని, అంత దూరాన్నుంచే చూస్తుంది, గుడిసెగుమ్మంలో కూచున్న ముసలాయి పెళ్లాం శశిరేఖ]

శశి: యాడికయ్యా నువ్వు యెల్లిందీ; యీయాల్దాకా నువు యాడుండట్టసలూ? కూడెట్టలేనోడివి నన్ను సంపుకుదింటం దేనిగ్గానయ్యా? మా అమ్మోళ్లకాడికి నన్ను పంపెయ్యి...

ముస: ఏందమ్మోవ్ నీ యాటా? రంపు సాగిద్దువులే లోనకు పో.

శశి: తాలూ - తాలుండూ - నే మా యింటికి పోతా.

ముస: యాడికే నువు పొయ్యేదీ? ఓసి పోయే, మా గాంగా ముద్దు సేత్తుంటేనూ.

శశి: ఆఁ, మాలావు ముద్దు సేత్తుండావులే, కడుమ్మాడ్సి సంపుతాలుండూ - నెడ్తాడేందమ్మా.

ముస: లోనకు పదవే యెటనోగట్ట సద్దాం.

శశి: ఆఁ, యీడ సావటానికేవొచ్చింది,

(48-వ పేజీ చూడండి)



అణచివేయుట మాత్రమే చాలదు ...

# మీ దగ్గుకి మూలకారణం నిర్మూలన చెయ్యండి



దగ్గు ఒక అపాయ చిహ్నము. మీ గొంతుకలోను. ఊపిరితిత్తులలోను వుండే సున్నితమైన స్నాయువులు వాచి ఉబ్బుతాయన్నమాట. దగ్గుని అణచివేస్తే సరిపోదు— దాని మూలకారణం నిర్మూలన చెయ్యాలి.

సిరొలిన్ "రోష్" ఈ బాధ మూలానికి ప్రవేశిస్తుంది. దీని క్రిమి సంహార శక్తి వ్యాధి క్రిములను. వాపును హరింపజేస్తుంది; దానితోపాటు కఫము, ఆమము పోగొట్టడానికి సహాయ పడుతుంది. సిరొలిన్ క్రమంగా. మత్తుమందుల అవసరం లేకుండా. దగ్గుకి మూలకారణాన్ని నిర్మూలిస్తుంది. ఇంతేకాక సిరొలిన్‌లో ఎఫిడ్రిన్ అసలు లేదు.




## సిరొలిన్ శరీర మండలమును బలపరుస్తుంది

సిరొలిన్ శరీరతత్త్వం దృఢపరుస్తుంది: ఆకలి వృద్ధిచేస్తుంది. చురుకుగా జీర్ణం చేస్తుంది. అంటువ్యాధుల నెదుర్కోడానికి అవసరమైన శక్తినిస్తుంది. ఇండియాలో లక్షలాది ప్రజలు సిరొలిన్ కఫనివారణకి ఇంటి మందు అని నమ్ముకున్నారు. ఎప్పుడూ ఒక సీసా మీ ఇంట్లో వుంచండి.

## సిరొలిన్ 'రోష్'

VB. 8391

# ప్రశ్నలు..సమాధానాలు

కె. వి. జి. కృష్ణమూర్తి—గుంటూరు.

చలనచిత్ర పరిశ్రమ కళతో వ్యవహరింపబడుచున్న వొక వ్యాపారమని నా నమ్మకము. మరి మీరేమంటారు?

—మన చిత్రపరిశ్రమలో కళాదృష్టి, వ్యాపార దృష్టి రెండూ లోపించాయని తోస్తున్నది. ఆ రెండూ వున్నప్పుడే పరిశ్రమ వృద్ధి అవుతుంది.

* * *

సి. హెచ్. ఎస్. వి. ప్రసాదరావు—వాలేరు.

నేడు పెక్కుమంది పత్రికా సంపాదకులు, అస్తమానం నాయకులను కార్టూనులు వేసి విమర్శించటమే తమ ప్రధాన కర్తవ్యముగా భావిస్తున్నారనీ, దానివల్ల సంపాదకులే లోకువయ్యేదరని, మొన్నను, మన ఆర్థికమంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథం గారు, ఆంధ్ర విశ్వకళాపరిషత్తు విద్యార్థుల సన్మాన సభలో వక్కాణించిరి. మరి మీ అభిప్రాయము తెలియపర్చెదరా?

—ఎంత అధికారంలోవున్న నాయకులనైనా విమర్శించే స్వాతంత్ర్యం ఉండడమే ప్రజాస్వామ్యంలోని గొప్పదనమని పలువురు అంటున్నారు. అటువంటప్పుడు నాయకులను సహేతుకంగా విమర్శించడంలో తప్పేముంది? శ్రీ విశ్వనాథంగారు మంత్రి కాకముందు చేసినపని అదేగా?

* * *

జి. భాస్కరరావు—కొత్తగూడెం.

బ్రిటిషు గయానాలో భారతీయులు వున్నారా?

—బ్రిటిష్ గయానాలో భారతీయులు అధిక సంఖ్యలో ఉన్నారు. వీరు కిందటి శతాబ్దంలో మన దేశంనుండి వలస వెళ్ళినవారు.

* * *

ఎ. పెద్దన్న—వరంగల్లు.

"దో-బిఘా-జమీన్"లో జమీందారుగారికి ఎక్కడా భూమి లేనట్లు "శంభు" భూమిలోనే మిల్లు కట్టాలని దీక్ష బూనారెందుకండీ?

—శంభూ పొలం వున్న స్థలం మిల్లు కట్టడానికి అనువైన ప్రదేశమని తలచి జమీందారు ఆ భూమి స్వాధీనం చేసుకున్నాడు.

* * *

పి. వెంకటసుబ్బారావు—ప్రొద్దుటూరు.

ప్రతి చిత్రములోను ఒకేమాదిరి సన్నివేశాలను చూపించడమువల్ల ప్రేక్షకులకు విసుగు జనించుటయు, నిర్మాతలకు డిస్ట్రిబ్యూటర్లకు నష్టం రావడం సంభవించుచున్నది గాన చిత్రం తీయునపుడే నిర్మాతలు క్రొత్త పంథాను త్రొక్కడం వుత్తమము కాదా?

—ఏడాదికి 250 చిత్రాలదాకా తయారయ్యే భారతదేశంలో ఏటేటా 250 కొత్త పంథాలు సృష్టించడం ఎవరి తరం?

* * *

అక్కల కమల—కొండపల్లి.

తింటే గారెలు తినాలి, వింటే భారతం వినాలి అంటారు గదా! వాటికంటే రుచికరమగు పదార్థములు, రసవంతమైన కథలు ఎన్నో యుండగా, అట్లా అనుటకు కారణమేమిటండీ?

—గారెల విషయం ఏమైనా, తెలుగు భారతంకంటే రసవంతమైన కావ్యం తెలుగులో లేదు. ఆంధ్ర సాహిత్యం అంతా భారతకవుల భిక్షు.

నాగేశ్వరరావు తీయుచున్న చిత్రం "దొంగరాముడు" ఎంతవరకు వచ్చినది?

—అది ఇంకా మొదలు పెట్టలేదు.

"చంద్రహారం" యింకను విడుదల కాకపోవుటకు కారణం తెల్పెదరా?

—ఇంకా తయారులోవున్నది; సరియైన తరుణంలో విడుదల అవుతుంది.

* * *

కె. బి. ఎస్. గిరి—జెంషడ్‌పూర్.

ఎమ్‌జిఎమ్ వారి ఆంగ్ల చిత్రం "క్వోవాడిస్" గురించి మీ అభిప్రాయము తెలియజేస్తారా?

—11-3-53 తేదీ వారపత్రికలో ఆ చిత్రంపై చిన్న రివ్యూ ఉన్నది, చదవండి.

* * *

హిందీలోగల "అనార్కలీ" చిత్రంను మన తెలుగులో గూడ తీస్తే బాగుంటుందని నా అభిప్రాయం. దీనికి మీరేమంటారు?

—బాగానే వుంటుంది; ఎందుకు బావుండదూ? ★

## ★ మూగజీవాలు ★

(9-వ పేజీ తరువాయి)

సెయ్యొదులు - గుంజుతా డేందమ్మా - వుండాడ, తలుపేత్తావెందుకూ - నేనుండనయ్యా లోనా...

ముస: కూకో ఆడ, పెయదూడకు మల్లే యెగుర్తుండావుగాని; ఏందమ్మోవ్. మాలావుగుండే నీపనీ? కూకో ఆమీన.

శెశి: అరుత్తా...

ముస: పొహ్మొత్తయి యాసిగా లేశావంటే.

శెశి: ఆ! అంతటోడివే; సంపెయరాదూ ...శెనేశరం వొదులుద్దీ?

ముస: లేదులే. వుండే. మనకేవోఁ శెన్దగిలిందిలేయే; పజ్జేసినా డబ్బిచ్చి సావకబోతే నేనేం మడిసిని గాదంటే? మరెవిఁటి కమ్మా నీవగలూ? కొత్తె సద్దుకుపోవద్దంటే?

శెశి: అయినా యీడేవోఁ మా దరిద్రం గుండదయ్యా; మరి యెట్టనయ్యా మనం బతికేదీ?

ముస: అదిగదేగదంటే యిప్పుడు మనం యీసారిచ్చాల్సింది! అసలు నీకు వొల్లుమా బల్సిందిలేపోయే; యాడన్నా పనికెల్లవే అంటుంటే అలివిగాకుండావుంటే నీకూ?

శెశి: ఏవోఁనయ్యా, నాకీడ యేందో కొత్తగావుంటే; అదేందోనయ్యా, యీడ మొగోళ్ళు అట్ట పొడిసినట్టు నూతారు నాకళ్ళీ; పోనీలే, తెల్లారి నన్నుగూడా యెంట తీసికెల్లయ్యా యాడన్నా పని దేవులాడ్తానూ...

ముస: అది గాదంటే నే యిన్నాలూ సెప్పేదీ? వొకరిగ్గాకబోతే యింకోరికన్నా కొత్తె దొరుకుద్దేమో నూద్దాం. ఆ బుటలో యింకూ సిని పచ్చిశాపలుండాలగదంటే బుల్లా?

శెశి: అబ్బ వుండయ్యా తెత్తానూ.

ముస: (పాట, తోలుబొమ్మలఫక్కీలో) బామినీలేదో. పానుపూ మీయీ... ★

(ఆలిండియా రేడియో ప్రసారితం)